# నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

## WANTED

★HP ఆద్యా పెట్రోల్ పంపులో (కరీమాబాద్ మేన్ రోడ్) నందు వర్కర్స్ (Male) కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత. (24 Hours) సెల్: 9676452999.
NTW-000

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

## కావలెను

★మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పని చేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్: 7993700904, 9849610732, 9182915586.
NTW-315291

## సేల్స్ రిప్రజెంటివ్స్ కావలెను

★శ్రీ కృష్ణ చపాతి మేకింగ్ సర్వీస్ నందు పని చేయుటకై కావలెను. నెలకి జీతం: 4000/- అదనంగా ఒక చపాతి ఆర్డర్‌పై కమీషన్ ఇవ్వండం జరుగుతుంది. సెల్: 9000967965.
NTW-322855

## KUDA PLOTS

★KUDA, GWMC అప్రూవ్‌డ్ రెసిడెన్షియల్ ప్లాట్స్ చింతగట్టు క్యాంప్ దగ్గర తక్కువ ధరలలో అమ్మబడును. వివరములకు సంగీత. సెల్: 9866943026.
NTW-899

## CHANGE OF NAME

★I, **MD. RIZVANA** (Old Name), R/o 7-3-104, Machili Bazar, Hanamkonda District. Henceforth shall be known as **RIZVANA** (New Name) W/o **MOHD. KALEEMUDDIN AHMED.**
NTW-5681

## CHANGE OF NAME

★**I, MEDIDA BHAGYALAXMI, R/o. H.No.** 1-98, Rudragudem, Warangal-506 349, T.S. Changed My Name as GADE BHAGYALAXMI, W/o. Gade Rajireddy.
NT-320785


★**I, ONTELA SRINIVAS, R/o. 2-10-396/1/2, Teachers** Colony, Phase-2, Waddepalli, Hanamkonda, Warangal-506 001, T.S. Changed My Name as ONTELA SRINIVAS REDDY, S/o. Ontela Muthaiah.
NT-320785

## CHANGE OF NAME

I, **KALAKUNTLA KIRAN** (New Name), previously called **KIRAN KALKAKUNTLA,** (Old Name), and residing at H.No. 2-71, Chagal Village, Station Ghanpur Mandal, Jangaon District, T.S.,-506301, and solemnly declare.




## HMDA అప్రూవ్డ్ ప్లాటు



★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565


# రేవంత్‌రెడ్డి ఓ బ్రోకర్.. జోకర్

- బ్లాక్‌మెయిల్‌తో భూకబ్జాలు చేసే చరిత్ర అతడిది..
- రేవంత్‌రెడ్డి కాదు.. రేటెంతరెడ్డి..
- డబ్బులకు సీట్లు అమ్ముకున్న వ్యక్తి
- ఉచిత విద్యుత్‌పై మాట్లాడడం హాస్యాస్పదం...
- ప్రజలు ఓటుతో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి
- బీఆర్‌ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- ఝాన్సీరెడ్డి పెద్ద మోసకారి.. గుణపాఠం తప్పదు
- బీఆర్‌ఎస్ నేత ఎర్రంరెడ్డి తిరుపతి రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి రూరల్, నవంబర్ 9: టీ-పీసీసీ అధ్యక్షుడు ఓ పెద్ద బ్రోకర్ జోకర్ అని రేవంత్‌రెడ్డి బ్లాక్ మెయిల్ చరిత్ర తెలంగాణ ప్రజలందరికీ తెలుసునని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మండిపడ్డారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి కాదని ఆయన పేరు రేటెంతరెడ్డి అని సొంత పార్టీ నేతలే విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే సీట్లను వందల కోట్లకు అమ్ముకున్న చరిత్ర రేవంత్‌రెడ్డిదని ధ్వజమెత్తారు. ప్రతి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గర వందల కోట్లు వసూలు చేశాడని, సొంత పార్టీ నేతలే విమర్శించడం సిగ్గు చేటన్నారు. రేవంత్‌రెడ్డి ఐటం సాంగ్ గాలి పటమన్నారు. రేవంత్‌రెడ్డి బతుకు బ్లాక్‌మెయిల్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు వసూలు చేయడమే రేవంత్‌రెడ్డి నైజమన్నారు. భూకబ్జాలు చేసిన వ్యక్తి రేవంత్‌రెడ్డి అన్నారు. కొడంగల్‌లో ఓడిపోయిన వ్యక్తి పాలకుర్తిలో మాట్లాడడం సిగ్గు చేటన్నారు.రేవంత్‌రెడ్డి బ్రోకర్ జోకర్ మాటలు పాలకుర్తి ప్రజలు నమ్మరన్నారు. హెలికాప్టర్‌లో వచ్చే బతుకా నీది అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి పెద్ద దొంగ అన్నారు. బాబ్లీ కోసం నేను టీడీపీ ఎమ్మెల్యేలు పోరాటం చేసి జైలుకు వెళ్తే రేవంత్‌రెడ్డి తప్పించుకుని పారిపోయాడన్నారు. దెబ్బలు సైతం తిన్నామని, కేసుల పాలయ్యామన్నారు. తెలంగాణ కోసం టీడీపీ ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తే రేవంత్‌రెడ్డి బాబు చెప్పిన మాటలు విని పారిపోయాడని చెప్పారు. రేవంత్‌రెడ్డి పిచ్చి పిచ్చిగా మాట్లాడితే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి చరిత్ర నాకు బాగా తెలుసన్నారు. అతడికి వందల ఎకరాల ఆస్తి ఉందన్నారు. 250 ఎకరాల భూమిని రామకృష్ణ మఠానికి అప్పగించానన్నారు. తన గురించి మాట్లాడే అర్హత రేవంత్‌రెడ్డికి లేదన్నారు. రేవంత్‌రెడ్డి కుటుంబ చరిత్ర తనకు తెలుసన్నారు. వాల్ పెయింటర్ నుంచి ప్రింటింగ్ ప్రెస్ నుంచి లక్షల కోట్లు ఎలా సంపాదించావు అని ఎర్రబెల్లి ప్రశ్నించారు. తాను మచ్చలేని మనిషినన్నారు. ఓటుకు నోటు కేసులో ఇరుక్కున్న దొంగ రేవంత్‌రెడ్డి అన్నారు. అతను తప్పు చేసి నాపై మాట్లాడడం తగదన్నారు. నేను ప్రజల మద్దతుతో ఏడు సార్లు గెలిచానని, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ గాలిలో కూడా గెలిచిన వ్యక్తినన్నారు. సీఎం కేసీఆర్ తర్వాత వరుసగా గెలిచిన ఎమ్మెల్యేనన్నారు. పాలకుర్తి ప్రజలు తనను మరోసారి గెలిపిస్తారన్నారు. కొడంగల్‌తో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న రేవంత్ ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. అమెరికాకు వెళ్లి మూడు గంటల కరెంట్ చాలన్న రేవంత్‌రెడ్డి పాలకుర్తికి వచ్చి 24 గంటల కరెంట్ ఇస్తామనడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ సభలో పాలకుర్తి ప్రజలను రేవంత్‌రెడ్డి కాలుతో తన్నడం బలుపా అని మండిపడ్డారు. వీరులు చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ప్రజలు ఓటుతో రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్‌ను తన్ని తరిమికొట్టాలన్నారు.

**పౌరసత్వం లేని అత్త... వారసత్వం లేని కోడలు**
**– డాక్టర్ ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి**

పాలకుర్తికి పౌరసత్వం లేని అత్త.. వారసత్వం లేని కోడలు దొరికారని వారిని పాలకుర్తి ప్రజలు చిత్తుగా ఓడిస్తారని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. ఝాన్సీరెడ్డి పెద్ద మోసకారి అన్నారు. పౌరసత్వం లేకుండా పాలకుర్తి ప్రజలను మోసం చేయాలని చూసిందన్నారు. అబద్ధాలు ఆడుతూ పాలకుర్తి ప్రజల జీవితాలతో చెలగాటాలాడాలని చూస్తోందన్నారు. ఝాన్సీరెడ్డి ఆమె కోడలు యశస్వీని రెడ్డి ఓడిపోవడం.. అమెరికాకు వెళ్లిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. యశస్వినీ రెడ్డికి పాలకుర్తికి ఏం సంబంధమని ప్రశ్నించారు. పాలమూరు బిడ్డ అమెరికా కోడలు మాత్రమేనన్నారు. తనతో పాటు మానవతారాయ్, నాగం జనార్థన్‌రెడ్డి, చిన్నారెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డితో పాటు ఎంతో మందిని రేవంత్ ఊచకోత కోశాడని ధ్వజమెత్తారు. పాలకుర్తి సీటును ఝాన్సీరెడ్డికి రూ.10 కోట్లకు అమ్ముకున్నాడన్నారు. కాంగ్రెస్ అంటేనే మోసాల పార్టీ అన్నారు. రేవంత్‌రెడ్డి సీఎం ఖావడం ఓ కల మాత్రమేనన్నారు. పాలమూరోడికి పాలకుర్తి పౌరుషం చూపిస్తామన్నారు., పాలకుర్తి ప్రజలను తన్నిన రేవంత్‌రెడ్డిని తన్ని తరిమికొడతామన్నారు. ప్రజల మనిషి ఎర్రబెల్లి దయాకర్‌రావును 60 వేల నుంచి 70 వేల మెజారిటీతో గెలిపిస్తామన్నారు.

# కలిసేందుకు వస్తే కాలితో తన్నిండు

- పాలకుర్తి సభలో కాంగ్రెస్ కార్యకర్తలపై రేవంత్‌రెడ్డి అహంకారం
- నోటికొచ్చినట్లు బూతులు తిట్టినవైనం
- టీపీసీసీ చీఫ్ బలుపుపై 'హస్తం' కార్యకర్తల్లో ఆగ్రహం



కార్యకర్తలను కాలుతో తన్నుతున్న రేవంత్

జనగామ, నవంబర్ 9 (నమస్తే తెలంగాణ) : పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి దురుసువైఖరి మరోసారి బయటపడ్డది. వేదిక మెట్లపై తనను కలిసేందుకు వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలను బూటుకాలితో తన్నుతూ కిందకి దిగడం తన అహంకారాన్ని ప్రదర్శించారు. పైగా కార్యకర్తలను 'లం.. కొడుకులు' అంటూ పరుష పదజాలంతో తిట్టడంపై హస్తం శ్రేణుల్లో ఆగ్రహం పెల్లుబుకుతున్నది. వివరాల్లోకి వెళ్తే.. పాలకుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి పక్షాన గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. సభలో తాను మాట్లాడుతుండగా జిందాబాద్‌లతో అడ్డుతగిలిన ప్రజలను సైతం ఏకవచనంతో సంబోధిస్తూ అసహనం వ్యక్తం చేశారు. సభా ముగిసిన తర్వాత వేదిక మెట్ల నుంచి కిందకు దిగుతుండగా కొందరు కార్యకర్తలు ఆయనను కలిసే ప్రయత్నం చేశారు. దీంతో వారిపై తీవ్ర ఆగ్రహాన్ని ప్రదర్శించిన రేవంత్‌రెడ్డి, బూతులు తిడుతూ కాళ్లతో పలుమార్లు తన్నుతూ కిందకి దిగారు. ఈ వీడియో నెటింట్లో వైరల్ అయింది. ఇంత అహంకారాన్ని ప్రదర్శిస్తున్న రేవంత్‌రెడ్డి తీరుపై పార్టీ కార్యకర్తలు, నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రాపార్టీ తెలుగుదేశానికి ఏజెంట్‌గా తెలంగాణలో కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్‌రెడ్డి, తెలంగాణ బిడ్డలపై ప్రదర్శించిన అహంకారాన్ని పాలకుర్తి ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలను కాలుతో తన్నుతారా? ఇంత బలుపా? ఇంత కండకావరమా? అధికారం లేకుండానే ఇలా రెచ్చిపోతే.. తప్పిదారి అధికారం అప్పగిస్తే రౌడీల రాజ్యం, రాక్షస పాలన రాదా? అంటూ మండిపడుతున్నారు.' తెలంగాణ బిడ్డలను కాలితో తన్ని అవమానిస్తాడా? ఇదేం పార్టీ? ఆయనేం నాయకుడు?' అంటూ పార్టీ సీనియర్లు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. పార్టీకి పునాది లాంటి కార్యకర్తలను ఇంత హీనంగా..ఇంత నీచంగా చూడడం గతంలో ఎన్నడూచూడలేదని సీనియర్లు వాపోతున్నారు.

# నేడు ములుగు అభ్యర్థి నాగజ్యోతి నామినేషన్

**హాజరు కానున్న మంత్రి సత్యవతిరాథోడ్**

ములుగు, నవంబర్ 9 (నమస్తే తెలంగాణ) : ములుగు నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి నేడు నామినేషన్ దాఖలు చేయనున్నట్లు పార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగజ్యోతి నామినేషన్ కార్యక్రమానికి మంత్రి సత్యవతిరాథోడ్, మానుకోట ఎంపీ మాలోత్ కవిత, మండలాల ఎన్నికల ఇన్‌చార్జిలు ఇన్‌చార్జిలు ఏరువ సతీశ్‌రెడ్డి, మెట్టు శ్రీనివాస్, సాంబారి సమ్మారావు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఉదయం 9గంటలకు గట్టమ్మ వద్ద పూజలు నిర్వహించి ర్యాలీగా నామినేషన్‌కు తరలివెళ్లనున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఓటర్లకు మౌలిక వసతులు కల్పించాలి

**భూపాలపల్లి ఎన్నికల పరిశీలకుడు అభయ్ నందన్ అభస్తా**

కృష్ణకాలనీ, నవంబర్ 9 : పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు మౌలిక వసతులు కల్పించాలని భూపాలపల్లి నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకుడు అభయ్ నందన్ అభస్తా అన్నారు. గురువారం జంగేడు, వేశాలపల్లి, మండల పరిధిలోని ఉన్న 48, 58 పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్లు, భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్, నోడల్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు , టాయిలెట్స్, కరెంట్ సౌకర్యం, దివ్యాంగుల కోసం ప్రత్యేక ర్యాంపులు ఏర్పాటు చేయాలని బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు. ఓటర్ హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈవీఎంల వినియోగంపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు.